తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ |మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
ఆదివారం
20 అక్టోబర్ 2024
పేజీలు : 08







# పూర్వ ప్రాథమిక విద్యకు మరింత బలం

**పూర్వ ప్రాథమిక పాఠశాల కేంద్రాల్లో విద్యనభ్యసించడానికి సౌకర్యవంతమైన పరికరాలు ఇప్పటికే చేరుకున్న ప్రీ స్కూల్ కిట్స్, టీఎల్ఎం వస్తువులు**

**భైంసా. అక్టోబర్ 19 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం (ఈ.సి.సి.ఈ) ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ కొత్త కరిక్యులంలో భాగంగా ఆటపాటల ద్వారా పిల్లలు విద్యను అభ్యసించి,అంగన్వాడీ కేంద్రాలు ఇక పూర్వ ప్రాథమిక విద్య కేంద్రాలుగా బలపరచడానికి అవసరమయ్యే ప్రీ స్కూల్ మెటీరియల్,కిట్స్ ని పంపిణీ చేసే కార్యక్రమంలో నిమగ్నం అయింది.అయితే ప్రైవేట్ కి ధీటుగా పూర్వ ప్రాథమిక పాఠశాలలో చదివే పిల్లలు విద్యను అభ్యసించడానికి కావలసినటువంటి సౌకౌర్య వంతమైన కిట్స్,మెటీరియల్ ఇప్పటికే సంబంధిత సి.డి.పి.ఓ ఆఫీస్ లకు చేరినట్టు సమాచారం.ఇప్పటికే జిల్లాలలోని సూపర్ వైజర్స్ పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యకు సంబంధించి ఐదు రోజులు హైదరాబాదులో ట్రైనింగ్ కార్యక్రమం పూర్తిచేసుకోగా,సంబంధిత అంగన్వాడీ%ౌ% పూర్వ ప్రాథమిక విద్య టీచర్స్ కి తాము నేర్చుకున్న నూతన కరిక్యూలం పై మూడు రోజులుసంబంధిత బుక్స్ మీద ట్రైనింగ్, అవగాహన కార్యక్రమాలు గావించారు. అయితే పిల్లలు ఈజీగా విద్యను అభ్యసించడానికి కావలసినటువంటి టిఎల్ఎమ్స్,బుక్స్ సైతం సెంటర్లలో అందుబాటులో చేరాయి.ప్లేయింగ్ గేమ్స్ కార్డ్స్, క్యాలెండర్స్,వర్క్ బుక్స్ వంటివి పిల్లలకు కృత్యాలు చేసి కృత్యాధార విద్యను అభ్యసించే విధంగా తోడ్పడుతున్నాయి.

**ఆఫీసులకు చేరిన ప్రీ స్కూల్ మెటీరియల్స్..**

అంగన్వాడీలకు ప్రీ ప్రైమరీ స్కూల్ జతచేయాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం గొప్ప నిర్ణయానికి పునుకోగా,దాని ఆచరణ దిశగా మొదటి విడతలో భాగంగా ఇప్పటికే సంబంధిత సెంటర్లలో ప్రీ స్కూల్ మెటీరియల్స్

మిగతా 2లో..

# ఎస్సీ ఎస్టీ కేసులు వెంటనే పరిష్కరించాలి

- ప్రతి నెల క్రమం తప్పకుండా పౌర హక్కుల దినోత్సవం నిర్వహించాలి.
- ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదులో విచారణ పేరుతో కాలయాపన చేయొద్దు
- భూమి కొనుగోలు పథకంలో ఇచ్చిన భూముల్లో బోర్లు వేసేందుకు చర్యలు చేపట్టాలి.
- ఎస్సి, ఎస్టీ అవాసాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలి.
- ఎస్సి, ఎస్టీ ఉప ప్రణాళిక.నిధులు పక్కదారి పడితే అధికారులకు కఠిన చర్యలు తప్పవు
- రాష్ట్ర ఎస్సి, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య.

2



# జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బీసీఏ సామాజిక తరగతులకే కేటాయించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ కు సిపిఎం వినతి



**జనగామ ప్రతినిధి, అక్టోబర్ 19(జనంసాక్షి):** జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రిజర్వేషన్ ప్రకారం బీసీ ఏ సామాజిక తరగతులకు కేటాయించి వారిని విస్మరించి నిబంధనలకు విరుద్ధంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకమండలి చైర్మన్ ను నియమించే ప్రక్రియను వెంటనే నిలుపుదల చేయాలని కోరుతూ సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీల పాలకమండలి నియమాకం సంబంధించిన రిజర్వేషన్లను ప్రభుత్వం జీవో విడుదల చేసింది ఇందులో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ డి సి ఏ సామాజిక తరగతులకు కేటాయించారు కాగా నిబంధనలకు విరుద్ధంగా రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ హక్కులను ఉల్లంఘించి బీసీడీ చెందిన వ్యక్తి శివరాజు యాదవ్ ను ఏ విధంగా చైర్మన్ గా నియమిస్తారని అని ఉన్నతాధికారులను ప్రశ్నించారు జిల్లా కలెక్టర్ సంబంధిత వ్యవసాయ శాఖ జిల్లా అధికారి రొటేషన్ పద్ధతిలో బీసీ సామాజిక తరగతికి చెందిన వ్యక్తి చైర్మన్ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాల్సి ఉంది అన్నారు ప్రభుత్వం కేటాయించిన రిజర్వేషన్ ను అధికార కాంగ్రెస్ పార్టీ వాళ్లు తప్పుడు పద్ధతిలో తుంగలోదొక్కడం చూస్తే బి సి ఏ సామాజిక తరగతులను అవమానపరిచే విధంగా ఉందన్నారు. ఇప్పటికైనా పునరా ఆలోచన చేసి శివరాజ్ యాదవ్ నియామకాన్ని రద్దు పరచి బిసిఏ సామాజిక తరగతులకు చెందిన వారిని చైర్మన్ గా నియమించాలని డిమాండ్ మిగతా 2లో..

# ప్రజా ప్రభుత్వంలో పార్టీలకతీతంగా సంక్షేమం

- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**పరకాల అక్టోబర్ 19 ( జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పార్టీలకతీతంగా పేద ప్రజల సంక్షేమానికి పాటుపడుతుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గ పర్యటన లో భాగంగా శనివారం రోజున సంగే%శీ%, గీసుగొండ మండలాలలో కళ్యాణ లక్ష్మి ,షాది ముబారక్, సీఎం ఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. సంగం మరియు 17వ డివిజన్లోని 87 మంది లబ్ధిదారులకు 87లక్షల 10 92 రూపాయల విలువగల కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను, 50 మంది లబ్ధిదారులకు 14 లక్షల 96 వేల విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను, అలాగే గీసుగొండ మండలానికి చెందిన 43 మంది లబ్ధిదారులకు 43 లక్షల 4988 విలువగల కళ్యాణ లక్ష్మి ,షాది ముబారక్ చెక్కులను ,43 మంది లబ్ధిదారులకు 14 లక్షల పదకొండు వేల రూపాయల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ సిఎంఆర్ఎఫ్ పేద ప్రజలకు వరమని గతంలో ఎమ్మెల్యే, ఎంపీ కార్యాలయాల వద్ద చెక్కుల కోసం పడిగాపులు కాసేవారని నేడు లబ్ధిదారులకు నేరుగా అందజేయడం జరుగుతుందని తెలిపారు. పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలు అండగా నిలుస్తున్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన తరువాత పరకాల నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు మొత్తం కళ్యాణ లక్ష్మి ద్వారా ఆర్థిక సహాయం 1183 మందికి 11 కోట్ల 84 లక్షల 37, 228 రూపాయలు, సీఎంఆర్ఎఫ్ పథకం ద్వారా 755 మందికి రెండు కోట్ల 35 లక్షల 7500, ఎల్ ఓ సి పథకం ద్వారా 57 మందికి ఒక కోటి నాలుగు లక్షల 45 వేల రూపాయలు విలువగల చెక్కులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయంతో పంపిణీ చేశామని తెలిపారు. గత ప్రభుత్వంలో లబ్ధిదారులకు కనీసం సీఎంఆర్ ఎఫ్ నిధులు కూడా విడుదల చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పెండింగ్ నిధులను కూడా మంజూరు చేశామని తెలిపారు. నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని తెలిపారు. అనారోగ్య కారణాలతో ప్రైవేటు కార్పోరేట్ ఆసుపత్రిలో చికిత్స పొందిన మిగతా 2లో..

# ఎస్సీ ఎస్టీ కేసులు వెంటనే పరిష్కరించాలి

**భూపాలపల్లి, అక్టోబర్ 19, (జనం సాక్షి) :** ఎస్సి, ఎస్టీల సమస్యలు తక్షణ పరిష్కారానికి కార్యాచరణ సిద్ధం చేయాలని రాష్ట్ర ఎస్సి, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య అధికారులను ఆదేశించారు. శనివారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరేలతో కలిసి ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసులు, భూ సమస్యలు, సర్వీస్ అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ ఈ సమావేశంలో ఎస్సి, ఎస్టీల సమస్యల సమస్యలపై కూలంకషంగా చర్చించామని తెలిపారు. జిల్లా కలెక్టర్, ఎస్పి యువకులున్నారని అన్ని సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ కేసులు పరిష్కారానికి కలెక్టర్, ఎస్పీ వారం రోజుల క్లియర్ చేస్తామని తెలిపారని అన్నారు. వారం రోజుల్లో అన్ని సమస్యలు పరిష్కరించి నివేదిక అందజేయాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ కేసుల్లో అలసత్వం వహించే అధికారులపై తప్పకుండా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. భారత రాజ్యాంగంలో ఇచ్చిన హక్కులను అనుభవించే హక్కు ప్రతి ఒక్కరికి ఉందని అందరు సమానమేనని వివక్ష చూపితే కఠిన చర్యలు తప్పవని ఆయన పేర్కొన్నారు. ప్రతినెల మూడు నెలలకు ఒకసారి తప్పక జిల్లాస్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. అన్ని మండలాల్లో ప్రతి నెల చివరి వారంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించాలని సూచించారు. పోలీస్, రెవెన్యూ అధికారులు పౌర హక్కుల దినోత్సవం నిర్వహణపై కార్యాచరణ తయారు చేయాలని, దినోత్సవ సమాచారం కమిషన్ కు పంపాలని తాను, కమిషన్ సభ్యులు తప్పక పౌర హక్కుల దినోత్సవంలో పాల్గొంటా మని తెలిపారు. దినోత్సవ నిర్వహణపై ముందస్తు సమాచారం ఇవ్వాలని, ఇట్టి కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని, ఎస్సి, ఎస్టీల హక్కుల గురించి, చట్టాలు గురించి అవగాహన కల్పించాలని తెలిపారు. పౌర హక్కుల దినోత్సవం నిర్వహిస్తే సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఎస్సీ ఎస్టీలపై ఇన్ని సంవత్సరాల తర్వాత కూడా కొన్ని చోట్ల దాడులు జరుగు తున్నాయని సభ్య సమాజం తలదించుకునే పరిస్థితి అవుతుందని సూచించారు. కమిషన్ అన్ని జిల్లాల్లో పర్యటించి చట్టంలో అందరూ సమానమేననే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. భూపాలపల్లి మున్సిపల్ పరిధిలో ఎస్సిల ఇండ్లు కూల్చారని బాధితులు తెలుపగా నివేదికలు అందచేయాలని సంబంధిత అధికారులను ఆదేశిం చారు. జిల్లాస్థాయి లో సమస్యలు. పరిష్కారం. కాకపోతే కమిషన్ కార్యాలయంలో దరఖాస్తు చేయాలని ఆయన తెలిపారు. సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోని అధికారులపై కమిషన్ కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. అంతకుముందు అన్ని శాఖల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్లు, మంచినీటి సరఫరా, ఉపాధికల్పన, పరిశ్రమల యూనిట్ల ఏర్పాటు, వ్యవసాయం, భూ కొనుగోలు పథకం తదితర అంశాలపై అన్ని శాఖల అధికారులను అడిగి తెలుసు కున్నారు. జిల్లాలో గిరిజన సంక్షేమ శాఖ. ఉప సంచాలకుల కార్యాలయం ఏర్పాటు కు ప్రతిపాదనలు అందచేయాలని పేర్కొన్నారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటా మని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. పక్కాగా ప్రతి నెల పౌర హక్కుల దినోత్సవం నిర్వహించే దుకు కార్యాచరణ ప్రణాళిక తయారు చేస్తామని అన్నారు. జిల్లాలో భూములకు సంబంధించి 17 కేసు లు పెండింగ్ ఉన్నాయని వారంలోపరిష్కరించి నివేదిక ఇస్తామని తెలిపారు. జిల్లాలో గిరిజన సంక్షేమ శాఖ డిడి పోస్టు ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపనున్నట్లు తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, కుసురం నీలాదేవి, రేణికుంట ప్రవీణ్, జిల్లా అటవీ శాఖ అధికారి వసంత, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఎస్సి అభివృద్ధి అధికారి సునీత, జిల్లా స్థాయి ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బీసీప సామాజిక తరగతులకే కేటాయించాలి

చేశారు. అలాగే ఈ విషయమై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంత కుమారి గారికి మార్కెటింగ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జిల్లా ఇన్చార్జి మినిస్టర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి మేలు ద్వారా ఫిర్యాదు చేయనైనది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యులు రాపర్తి రాజు జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, సిపిఎం నాయకులు ధర్మభిక్షం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో పార్టీలకతీతంగా సంక్షేమం

వారికి ప్రభుత్వం తరపున బాధ్యతగా నేరుగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం అందజేస్తామని అన్నారు. పార్టీలకతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తూ అర్హులైన పేదలకు న్యాయం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో జరుగుతుందని అన్నారు. పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎన్ని నిధులైన వెచ్చించేందుకు సిద్ధంగా ఉందన్నారు .అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పూర్వ ప్రాథమిక విద్యకు మరింత బలం

చేర్చారు. దీంట్లో భాగంగా పిల్లలకి స్టడీ టేబుల్స్,రౌండ్ టేబుల్స్,రెక్టాంగిల్ టేబుల్స్, మ్యాట్స్ ఇలా పలు రకాల వస్తువులు చేరాయి. భైంసా ప్రాజెక్టులో భాగంగా మొత్తం ఎనిమిది సెక్టార్ల కి గాను 205 అంగన్వాడి సెంటర్స్ వుండగా,మొదటి విడతలో భాగంగా దాదాపు 30 పూర్వ ప్రాథమిక కేంద్రాలకు సరిపడే వస్తువులు ఇక్కడికి చేరినట్లు సమాచారం. మిగతా సంబంధిత మెటీరియల్స్ తొందరలోనే రానున్నాయి.అయితే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ మెటీరియల్స్ పంపిణీకి సంబంధించి కార్యక్రమం అధికారికంగా నిర్వహించిన వెంటనే అన్ని పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాలలో ఈ వస్తువులు చేరనున్నాయని సమాచారం.



## నూతన బాధ్యతలు చేపట్టిన ఇంజనీరింగ్ అధికారులకు సన్మానం

**నెరడిగొండ అక్టోబర్19(జనంసాక్షి):** మండలంలో నూతన బాధ్యతలు చేపట్టిన డిప్యూటీ ఈఈ టీ డబ్ల్యూ హెచ్ సతీష్ ఏఈ శేఖర్ లను శనివారం రోజున గిరిజన లంబాడి ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు మహేందర్ జాదవ్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమిచ్చి శాలువతో సన్మానించారు. మండలంలోని పలు పెండింగ్ లో ఉన్న పనులన్నిటిని పూర్తిచేసే విదంగా కృషి చేసి కాంట్రాక్టర్లకు న్యాయం చేకూర్చాలని, ఐటీడీఏ ద్వారా గిరిజన తండాలు గుడాలలో నిధులు మంజూరుకు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.

## విద్యార్థులకు జేడీ ఫౌండేషన్ బాసట



**నర్సంపేట అక్టోబర్ 19( జనం సాక్షి) :** ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు జెడి ఫౌండేషన్ బాసటగా నిలుస్తుందని ఫౌండేషన్ తెలంగాణ కన్వీనర్ పింగిలి కవిత రెడ్డి అన్నారు. శనివారం జెడి ఫౌండేషన్, హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జడ్పీఎస్ ఎస్ రాజుపేట స్కూల్ లో ఫౌండేషన్ తెలంగాణ కన్వీనర్ పింగిలి కవిత రెడ్డి, పాఠశాల హెచ్ఎం మంగ్య, విద్యార్థినీ ఫౌండేషన్ తెలంగాణ కన్వీనర్ పింగిలి కవిత రెడ్డి విద్యార్థినీ విద్యార్థులకు టీ షర్ట్ పంపిణీ కార్యక్రమంను విద్యార్థులకు టీ షర్ట్ పంపిణీ చేశారు. అనంతరం పింగిలి కవిత రెడ్డి మాట్లాడుతూ ఈనాటి విద్యార్థులు పుస్తకాలతో పోటీపడి ప్రయోజకులై సమాజానికి తమ వంతు సహాయం చేయడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. పాఠశాల హెచ్ఎం మంగ్య మాట్లాడుతూ... అక్షర రూపం దాల్చిన సిరా చుక్క వెయ్యి మెదళ్ల కదలిక అక్షర జ్ఞానంతో ఖండాంతరాలలో మన ఖ్యాతిని వెదజల్లవచ్చని విద్యార్థులను మేల్కొలిపారు. ఈ సహాయాన్ని అందిపుచ్చుకున్న విద్యార్థులు వారు సమాజంలో వెలుగుతూ సమాజాన్ని వెలుగులతో నింపాలని కొనియాడారు. ఈ సందర్భంగా జెడి ఫౌండేషన్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు సురేష్, బిక్షపతి, నళిని, కుచన శ్రీనివాస్, వీరన్న, కృష్ణమూర్తి, రమసాగర్, ఫౌండేషన్ సభ్యులు విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 28 వరకు డిగ్రీ పరీక్ష ఫీజు గడువు పెంపు

- బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్




**బెల్లంపల్లి, అక్టోబర్ 19, (జనంసాక్షి) :** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు 1, 3, 5వ సెమిస్టర్ల రెగ్యులర్ మరియు బ్యాక్లాగ్ పరీక్ష ఫీజులను చెల్లించడానికి గడువును ఈనెల 28వ తేదీ వరకు పెంచినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. ఈ మేరకు కాకతీయ విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఫీజు గడువు చెల్లింపు తేదీలను పొడిగించారని తెలిపారు. పరీక్ష ఫీజును ఎలాంటి అపరాధ రుసుము లేకుండా ఈ నెల 28వ తేదీ వరకు ఆన్లైన్లో చెల్లించవచ్చని వివరించారు. కళాశాలలో ప్రస్తుతం చదువుతున్న మరియు విద్యా సంవత్సరాలు పూర్తి చేసుకుని బ్యాక్లాగ్ పరీక్షలు రాయాలనుకున్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సులకు సంబంధించిన విద్యార్థులు ఈ విషయమై కళాశాల కార్యాలయంలో పని దినాల్లో, పని వేళల్లో సంప్రదించాలని కోరారు. ఫీజులు చెల్లించిన విద్యార్థులు సంబంధిత పత్రాలను కళాశాల కార్యాలయంలో అందజేయాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ సూచించారు.

# టోల్ గేట్ రుసుము వసూలు నిలిపివేయాలి

- రోడ్డు మరమ్మతు పూర్తయిన తర్వాతనే వసూలు చేయాలి
- ప్రమాదాల బారి నుండి రక్షించండి
- జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం



**కాటారం, అక్టోబర్ 19 (జనం సాక్షి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల సరిహద్దు ప్రాంతమైన మేడిపల్లి వద్ద జాతీయ హైవే అథారిటీ ఏర్పాటు చేసిన టోల్ గేట్ వద్ద రుసుము వసూలను నిలిపివేయాలని భారత రాష్ట్ర సమితి కాటారం సబ్ డివిజన్ నాయకులు జోడు శ్రీనివాస్, రామిల్ల కిరణ్, జక్కు శ్రావణ్ లు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. శనివారం నాడు గుట్టు చప్పుడు కాకుండా దొంగ చాటున నేషనల్ హైవే అథారిటీ అధికారులు, కాంట్రాక్టర్లు టోల్ గేట్ ను ఎవరికి తెలియకుండానే ప్రారంభించారని వారు దుయ్యబట్టారు. ఈ విషయమై అధికారులను, సంబంధిత కాంట్రాక్టు సిబ్బందిని ప్రశ్నించగా వారి నుండి సరైన సమాధానం రాలేదన్నారు. భూపాలపల్లి జిల్లా కాటారం, మహాదేవపూర్ మండలాల నుంచి నిత్యం వందలాది ఇసుక లారీలు హైదరాబాద్ కు తరలి వెళ్తున్న నేపథ్యంలో రోడ్డు గుంతలు గుంతలుగా ఏర్పడి గాడీలు పడ్డాయని వారు వెల్లడించారు. దాంతో అనేక సందర్భాల్లో ప్రమాదాలు జరిగి ఎందరో మృత్యువాత పడ్డ సంఘటనలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో టోల్ గేట్ రుసుము వసూలు చేయడం సమంజసం కాదని వారు అన్నారు. జాతీయ హైవే అథారిటీ అధికారులు, కాంట్రాక్టర్లు తక్షణమే రోడ్డును బాగు చేయించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. రోడ్డును బాగు చేసిన తర్వాతనే టోల్గేట్ రుసుము వసూలు చేయాలని కలెక్టర్ కు అందజేసిన వినతి పత్రంలో వారు కోరారు. ఇదిలా ఉండగా టోల్ గేట్ ప్రారంభించిన విషయం తెలుసుకున్న సమీప గ్రామ ప్రజలు, భూ నిర్వాసితులు పెద్ద ఎత్తున టోల్ గేట్ వద్ద నిరసన తెలియజేశారు. ఆందోళన వ్యక్తం చేశారు. నిర్వాసితులకు సరైన న్యాయం చేకూర్చలేదని వారు ఆందోళన చేశారు. వరంగల్ ఏరియా డీఈ కుమారస్వామిని టోల్ గేట్ ప్రారంభం సమాచారం విషయమై స్థానిక విలేకరులు అడగగా తమకు ఏమి సంబంధం లేదని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు.

# తడి చెత్తను ఎరువుగా మార్చడంపై అవగాహన అవసరం

**ఘన వ్యర్థాల నిర్వహణ ఎక్స్ పో ను ప్రారంభించిన ఎమ్మెల్యే, మేయర్**



**వరంగల్ ఎంజీఎం అక్టోబర్ 19 (జనంసాక్షి):** తడి చెత్తను ఎరువుగా మార్చడం పై అవగాహన అవసరం అని వరంగల్ (పశ్చిమ) నియోజక వర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అన్నారు. శనివారం వరంగల్ వెంకటేశ్వర గార్డెన్ లో బల్దియా ఆధ్వర్యం లో ఆస్కి( అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా) సహకారంతో ఏర్పాటు చేసిన "బల్క్ ఆర్గానిక్ వేస్ట్ మేనేజ్మెంట్ టెక్నాలజీ అండ్ ప్రాసెస్" కార్యక్రమానికి ఎమ్మెల్యే, మేయర్ లు ముఖ్య అతిథులుగా హాజరై ఏర్పాటు చేసిన సాంకేతికత (అవగాహన) స్టాళ్ల ను ప్రారంభించి ఆయా కంపెనీ లు రూపొందించిన, యంత్రాల ద్వారా ప్రదర్శించిన సాంకేతిక పద్దతులను పరిశీలించి, వివరాలు వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ తడి చెత్తను సమర్థవంతంగా నిర్వహించడంపై ఏర్పాటు చేసిన ప్రదర్శనలో నగర ప్రజలు అవగాహన కల్పించుకొని స్వచ్ఛ వరంగల్ గా తీర్చిదిద్దాలని కోరారు. ముఖ్యంగా ఆసుపత్రులు, హోటల్లో, అపార్ట్మెంట్ లలో ప్రతిరోజు వెలువడే బల్క్ ఆర్గానిక్ వ్యర్థాలను యంత్రాల ద్వారా ఎరువుగా, బయోగ్యాస్ , విద్యుత్ ఉత్పత్తి చేసే ప్రక్రియను ఈ ఎక్స్పోలో తెలుసుకొని వాటిని వినియోగించుకోని ఆర్థిక లాభాలు పొందాలని కోరారు. గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరిన విధంగా వరంగల్ నగరాన్ని స్వచ్ఛ నగరం పచ్చ నగరంగా తీర్చిదిద్దంలో భాగంగా బల్దియా ఆధ్వర్యంలో ఆస్కి సహకారంతో తడి చెత్తను ఎరువుగా మార్చడం పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతిరోజు నగరం నుండి వెలువడే 230 టన్నుల బల్క్ ఆర్గానిక్ వ్యర్థాలు, ఇంటింటి నుండి వెలుపడే తడి చెత్తను కంపోస్ట్ చేసి యంత్రాల ద్వారా ఎరువుగా మార్చే ప్రక్రియను దేశంలోని వివిధ ప్రముఖ కంపెనీలు నిర్వహించిన ప్రదర్శనపై ఆసుపత్రులు, హోటల్లో, అపార్ట్మెంట్ ల యజమానులు అవగాహన కల్పించుకొవాలన్నారు. గ్రేటర్ వరంగల్ నగరంలో రెండు ద్వితీయ ట్రాన్ఫర్ స్టేషన్లు, డ్రై రిసోర్స్ సెంటర్ ల ద్వారా ప్రతిరోజు ఇంటి నుండి చెత్త సేకరించడం జరుగుతుందన్నారు. దీనికి తోడుగా రాంపూర్ డంపింగ్ యార్డ్ లో బయో మైనింగ్, అమ్మవారిపేటలో ఫికల్ స్లడ్జ్ ట్రీట్మెంట్ ప్లాంట్లు నిర్వహిస్తున్నామన్నారు. నగర ప్రజల భాగస్వామ్యంతోనే తడి పొడి చెత్తను సమర్థవంతంగా నిర్వహించి ఎరువుగా మార్చుకోనుటకు బల్దియా ఆధ్వర్యంలో కార్యాచరణ ప్రణాళిక రూపొందించి స్వయం సహాయక సంఘాల సభ్యులను, కాలనీ అసోసియేషన్ లను భాగస్వాములు చేస్తూ ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్ల సహకారంతో తడి చెత్త, ఆర్గానిక్ వ్యర్థాల నిర్వహణపై ప్రజల్లో అవగాహన కల్పిస్తామన్నారు. నగరంలోని పార్కులలో విండో కంపోస్ట్ , నర్సరీలలోని వేస్టేజ్ ద్వారా వర్మి కంపోస్ట్ నిర్వహిస్తున్నామని అన్నారు. ఇంటింటి నుండి తడి పొడి చెత్త వేరువేరుగా సేకరించుటకు బల్దియా ద్వారా డస్ట్ బిన్ లను కూడా అందజేయడం జరుగుతుందన్నారు. జిడబ్ల్యు ఎం సి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ వివిధ కంపెనీల ద్వారా తడి చెత్తను కంపోస్ట్ ప్రక్రియపై యంత్రాల ద్వారా వివరించడం జరిగిందని, అందులో అత్యున్నతమైన యంత్రాలను కొనుగోలు చేసి అమలు చేయడం జరుగుతుందన్నారు. వప్రా కంపోస్టింగ్ కంపెనీ ప్రతినిధులు రూపొందించిన యంత్రం ద్వారా మెన్యూర్ (ఎరువు) మార్చుకునే విధానాన్ని ఆచరణాత్మకంగా వివరించారు. ఈ సందర్భం గా వివిధ కంపెనీ లకు చెందిన ప్రతినిధులు బల్క్ ఆర్గానిక్ వ్యర్థాల ను ఎరువు గా మార్చే క్రమం లో వారు రూపొందించిన విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, మానస రాంప్రసాద్, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, ఎస్ ఈ లు ప్రవీణ్ చంద్ర, రాజయ్య, బయలజిస్ట్ మాధవరెడ్డి, సెక్రటరీ విజయలక్ష్మి, డిప్యూటీ కమిషనర్లు కృష్ణారెడ్డి, ప్రసన్న రాణి, ఏం హెచ్ ఓ డా రాజేష్, అస్కీ ప్రతినిధులు రాజ్ మోహన్, అవినాష్ ప్రతిభ, పలు కంపెనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఎలాంటి ఇబ్బంది ఉండొద్దు

● **జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి**



**బచ్చన్నపేట (జనం సాక్షి) :** వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బంది ఉండకూడదని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కొడవటూర్ గ్రామంలో ఐకేపీ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వడ్ల కోనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు..ఈ సందర్భంగా కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, కేంద్రం నిర్వాహకులుకు,సంబంధిత అధికారులకు ఆయన సూచించారు. అనంతరం రైతులు దళారులను నమ్మి మోసపోవొద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా గుగులోత్ మహేందర్ నాయక్



**కొత్తగూడ అక్టోబర్ 19 (జనంసాక్షి) :** ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ (టిడబ్ల్యూజేఏ) మహబూబాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా గుగులోత్ మహేందర్ నాయక్ ను ఏకగ్రీవంగా నియమిస్తూ రాష్ట్ర ఉపాధ్యక్షులు లావుడియా రాము నాయక్ శనివారం ప్రకటన విడుదల చేశారు. ట్రైబల్ జర్నలిస్టుల హక్కుల కోసం క్రియాశీలకంగా ప్రతి కార్యక్రమం లో పాల్గొనే తాత్వాన్ని అదేవిధంగా సేవలను గుర్తించి ఈ బాధ్యతలను ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం మహేందర్ మాట్లాడుతూ నాపైన నమ్మకంతో ఇచ్చిన ఈ బాధ్యతను ట్రైబల్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతానని తెలిపారు. తను వర్కింగ్ ప్రెసిడెంట్ గా కావడానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు తేజావత్ రవి నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి బానోతు లక్ష్మణ్ నాయక్, రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భానోత్ వెంకన్న నాయక్, బానోత్ భగవాన్ నాయక్, రాష్ట్ర కోశాధికారి తేజవత్ బీముడు నాయక్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ ను సన్మానించిన యువజన కాంగ్రెస్ నాయకులు



**పాలకుర్తి అక్టోబర్ 19 (జనంసాక్షి) :** ఇటీవల నూతనంగా జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైన బనుక శివరాజ్ యాదవ్ ను పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. శివరాజ్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో పాలకుర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసు హరీష్ గౌడ్ పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గోనే మహేందర్ రెడ్డి లు ఉన్నారు,

## కార్మికుల విషయంలో యాజమాన్యం నోరు విప్పాలి




**మంగపేట అక్టోబర్ 19(జనంసాక్షి) :** మండలంలోని కమలాపురం అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం బిల్ట్ కార్మికులు ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులుగా తాము నష్టపోయామని ప్రాణాలను పోగొట్టుకుంటుంటే యాజమాన్యం,జేఏసి నాయకులు ఇద్దరు ఏమి ఎరుగనట్టు వారి స్వార్థం వారు చూసుకుంటున్నారని మండిపడ్డారు. తినటానికి తిండి లేక జీవితాన్ని పూర్తిగా బిల్ట్ కర్మాగారాన్ని నమ్ముకుని పోగొట్టుకున్నామని అన్నారు. జేఏసి నాయకుల్లో కొంతమంది మాత్రమె బిల్ట్ యాజమాన్యంలోని కొంతమంది కూడబలుక్కుని ఫిన్విస్ట్ సంస్థ యాజమాన్యంతో కుమ్మక్కై కార్మికులకు రావాల్సిన వేతనాలు ,అలవెన్సులు గ్రాడ్యువీటీ లను ఇప్పించకుండా వీరి వద్ద పర్సంతటేజీలను తీసుకుని కార్మికులను మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 650 మంది కార్మికులమైన మేము ఇంత ఇబ్బంది పడుతుంటే కేవలం 12మంది జేఏసి నాయకులు ఎందుకు నోరు విప్పడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా అటు బిల్ట్ యాజమాన్యం, ఫిన్విస్ట్ సంస్థ యాజమాన్యం,జేఏసి నాయకులు ముందుకు వచ్చి సమాదానం చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమానికి రాష్ట్రంలోని అన్ని కార్మిక సంగాలు, రాజకీయ పార్టీలు, యువజన సంఘాలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో శ్రీనివాస్, నూకరాజు, కిషన్,పచ్చిగాల్ల వెంకటేశ్వర్లు,ప్రభాకర్ రెడ్డి, ఇనుగాల వెంకట రాజిరెడ్డి,బానోతు వసరం నాయక్ పాల్గొన్నారు.

## రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడితో భేటీ



**ములుగు బ్యూరో,అక్టోబర్19 (జనం సాక్షి):** శనివారం రోజున హైదరాబాద్ లోనీ రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గంప నాగేందర్ నివాసంలో మర్యాదపూర్వకంగా బొకే ఇచ్చి కలిసిన ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్ తో కలిసిన ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అధ్యక్షులు పల్లెపాటి సమ్మిరెడ్డి,ప్రధాన కార్యదర్శి సహోదరి రెడ్డి,కోశాధికారి ఎలగందుల మోహన్,ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమురవెల్లి హరినాథ్ మరియు ఉపాధ్యక్షులు సుదర్శన్ రెడ్డి,అక్కల రఘోత్తం,సంయుక్త కార్యదర్శి భద్రయ్య,ఈసీ బాడీ మెంబర్ ఎల్. లక్ష్మీనారాయణ,బాయిల్డ్ మిల్లర్స్ శ్రవణ్ కుమార్ మరియు అనిల్ కుమార్ కలవడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు గంప నాగేందర్ నూతనంగా ఎన్నుకోబడిన ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ కు మరియు నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేసినారు. ములుగు జిల్లా రైస్ మిల్లర్లకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేసినారు.

## పిడుగు పడి పాడి గేదె మృతి



**పెద్దవంగర అక్టోబర్ 19(జనం సాక్షి) :** పిడుగు పడి పాడి గేదె మృతి సంఘటన చోటు చేసుకున్నది మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండల కేంద్రానికి చెందిన అనపురం వెంకటయ్య, రైతు వివరణ ప్రకారం రోజు మాదిరిగానే తన వ్యవసాయ క్షేత్రంలో పశు వులను మేపే క్రమంలో అకాల వర్షానికి పిడుగు పడి పాడి గేదె మృతి చెందింది అని తెలిపారు.

## ములుగు జిల్లా స్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడల ఎంపికలు



**ములుగు ప్రతినిధి, అక్టోబర్ 18(జనంసాక్షి) :** తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ బండారుపల్లి లో 17 సంవత్సరాల వాలీబాల్ విభాగంలో బాల బాలికలు మరియు ఖోఖో విభాగంలో 14 సంవత్సరాల బాలికల ఎంపికలు నిర్వహించడం జరిగింది. వాలీబాల్ విభాగంలో సెలెక్ట్ అయిన బాలబాలికలందరూ నేడు 10 గంటలకు జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఉమ్మడి జిల్లా సెలక్షన్ ఉన్నందున స్టడీసర్టిఫికెట్ మరియు ఆధార్ కార్డు తీసుకుని నేడు హాజరు కావాల్సిందిగా ములుగు జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ బల్గూరి వేణు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ములుగు ఎంఈఓ సామల శ్రీనివాస్ మరియు సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారులు రాజు, సాంబయ్య, బండారుపల్లి గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ అమృత రెడ్డి అతిథులుగా పాల్గొన్నారు. ఈ క్రీడా ఎంపికల లో జిల్లా నలుమూలల నుండి సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొనగా వారిని తీర్చిదిద్దిన వ్యాయామ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు 50 మంది పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఇందులో ములుగు జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు గుండెబోయిన మల్లయ్య, ఆదినారాయణ, నాగేందర్, జగదీష్ వ్యాయామ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రతిభావంతులైన విద్యార్థులకు చేయూత



**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 19(జనం సాక్షి)** ప్రభుత్వ ఉన్నత పాఠశాల గిర్మాజీపేట హై స్కూల్ కొత్తవాడ వరంగల్ నందు శనివారం"ఉల్లాస్ ట్రస్ట్ "ద్వారా వరంగల్ జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రతిభావంతులైన విద్యార్థినీ విద్యార్థులు 70 మందికి ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు చొప్పున అందజేయడం జరిగింది. ఉల్లాస్ ట్రస్ట్ ప్రధానకార్యదర్శి నరేందర్ ముఖ్యఅతిథిగా హాజరై వారి చేతుల ద్వారా చెక్కుల పంపిణీ ప్రారంభించారు. ఈ కార్యక్ర్రమానికి నాగమణి హెడ్ మిస్ట్రెస్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ప్రముఖ మెజీషి యన్, మ్యూజిక్ డైరెక్టర్ మరియు మోటివేటర్ స్పీకర్ లామ్యూల్ కొల్లూరి, మరియు డి సి ఈ బి చైర్మన్ నరసింహారావు హాజరైనారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల నుండి వచ్చిన గైడ్ ఉపాధ్యాయులు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు హాజరైనారు.

# అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయండి



**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 19 (జనం సాక్షి)** ఈనెల 20వ తేదీన నర్సంపేటలో జరుగు అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయాలని కోరుతూ ఖిలా వరంగల్ పెట్రోల్ బంక్, ఏరియా వై జంక్షన్ లో ప్రజా సంఘాల నాయకులు పోస్టర్ ఆవిష్కరించారు.కౌన్సిల్ కార్యక్రమంలో ముందుగా ఉదయం 11 గంటలకు నర్సంపేట బస్టాండ్ సెంటర్లోని అమరవీరుల స్థూపం వద్ద నుండి అరుణోదయ కళాకారులతో ప్రదర్శన ఉంటుందని ఆ తర్వాత మాదన్నపేట రోడ్డుకు ఉన్నటువంటి సిటిజన్ క్లబ్ లో, కౌన్సిల్ ప్రారంభమవుతుందని, అనంతరం, మధ్యాహ్నం రెండు గంటలకు బహిరంగ సభ జరుగుతుందని వారు తెలిపారు.ఈ సభకు అరుణోదయ రాష్ట్ర అధ్యక్షులు పి .వేణు, అధ్యక్షత వహిస్తారని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు కె గోవర్ధన్ ఆంధ్రప్రదేశ్ అరుణోదయ అధ్యక్షులు చొప్పరి జాలన్న ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి గౌని ఐలయ్య ప్రముఖ కవి గాయకులు యోచన పి వై ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలకంటి రాజేందర్ అరుణోదయ రాష్ట్ర నాయకులు తారాచంద్, ఇడంపాక శ్రీశైలం లు ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు పూలక్క పిడిఎస్యు రాష్ట్ర నాయకులు జి అజయ్ లు ప్రసంగిస్తారని వారు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.ఈ సభలో అరుణోదయ కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని వారన్నారు.పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో, న్యూ డెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యులు రాచర్ల బాలరాజు పి వై ఎల్ జిల్లా నాయకులు గంధ్రతి హరిబాబు ఐ ఎఫ్ టి యు నగర ప్రధాన కార్యదర్శి బన్న బన్న నర్సింగం సాంబయ్య ఇనుముల కృష్ణ ఎండి అక్బర్ అమర్ తదితరులు పాల్గొన్నారు.

# హస్తం అభివృద్ధి హెూరులో కారు నాయకుల బేజారు

**పాలిటెక్నిక్ కళాశాల భవన నిర్మాణానికి 28 కోట్ల రూపాయల జీవో విడుదల మీడియా సమావేశంలో ఎమ్మెల్యే నాయిని**



**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 19 (జనం సాక్షి)** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి హనుమకొండ బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం (ప్రజా భవన్ )లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రూ.28కోట్ల నిధులతో హనుమకొండ పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణం కొరకు జి వో అందజేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గారికి జిల్లా ప్రజల పక్షాన మరియు విద్యార్థుల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఎందరో మహానుభావుల, మేధావులకు విద్య వేదిక హనుమకొండ పాలిటెక్నిక్ కాలేజ్ నాడు నెహ్రూ ఆధ్వర్యంలో భవన నిర్మాణం మళ్ళీ నాచేతుల మీదుగా అమలు చేసుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు నేను ఎమ్మెల్యేగా ఎన్నికైన తరువాత ప్రభుత్వం దృష్టికి మొట్ట మొదలు తీసుకుని వెళ్లినాప్రజా ప్రభుత్వం గారడి ప్రభుత్వం కాదని చెప్పిన ప్రతి వాగ్దానాన్ని నిరూపిస్తుందని మరో మారు నిరూపించుకున్నాం.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే పశ్చిమ నియోజకవర్గంలో ఇచ్చిన ప్రతి హామీలను నెరవేర్చే దిశగా వెళ్తున్నాం అని ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు నూతన భవన నిర్మాణ పనులను కూడా త్వరలో ప్రారంభించడం జరుగుతుంది. రానున్న అతి కొద్దీ రోజుల్లో కొత్త వరంగల్ చూడబోతున్నాం.కేటీఆర్ కీ పిచ్చి పట్టి, అధికారం లేకపోయే సరికి ఆగం ఆగం అయితున్నాడు. మురికి తీసి పునర్జీవం చేద్దామని ప్రభుత్వం చూస్తుంటే ప్రజలను తప్పు ద్రవ పట్టిస్తున్న ప్రతిపక్ష పార్టీలు అని విమర్శించారు 10 ఏళ్ల మీ అవినీతిలో ఏర్పాటు చేసుకున్న ఫామ్ హౌస్ లు బంగ్లాలు కూలిపోతాయని మూసి ప్రక్షాళన పునర్జీవన ప్రక్రియకు అడ్డుపడుతున్నారు.బిడ్డా ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. ప్రతి అంశం పట్ల ఇకనుంచి ప్రజలే బుద్ధి చెప్తారు. అన్నారుఈ సందర్భంగా హనుమకొండ పాలిటెక్నిక్ కాలేజీ యాజమాన్యం, పూర్వ విద్యార్థులు ఎమ్మెల్యే గారిని ప్రత్యేకంగా సన్మానించి, కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతిని ధులు,పార్టీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరు విత్తనాలతో అధిక దిగుబడులు



**టేకుమట్ల.అక్టోబర్19(జనంసా క్షి)** పాలమూరు విత్తనాలతో అ ధిక దిగుబడులు వస్తాయని డీజే 9 సీడ్స్ కంపెనీ ప్రతినిధి తాడి అప్పారావు అన్నారు. ఈ సంద ర్భంగా శనివారం మండలంలోని ఆశిరెడ్డిపల్లి గ్రామం లోని జెట్టి రాజేందర్ పత్తి చేనులో రైతు క్షేత్ర ప్రదర్శన నిర్వహించగా చుట్టూ పక్కల గ్రామాల రైతులు సుమారు 200మంది హాజరైనారు.అనంతరం ఆయన మాట్లాడుతూ డీజే 9రకంలో అధిక వర్షభావ పరిస్థితుల్లో కూడా పచ్చ దోమ,తెల్ల దోమ ప్రభావాన్ని తట్టుకుంటుంది. కాయ సైజు లావుగా దగ్గర దగ్గరగా ఉండి పత్తి తీయుటలో సులువుగా ఉండుందని అన్నారు. తొందరగా కాపుకు రావడం వలన గులాబీ రంగు పురుగు ఆశించి సమయానికి ముందుగానే పంట చేతికి అందుననీ,ఈ పంట తొందరగా రావడం వలన రైతు రెండో పంట వేసుకొనుటకు అనుకూలం అన్ని రైతులకు తెలియజేశారు.ఒక ఎకరానికి సుమారు 18 క్వింటాల దిగుబడి వచ్చునని రైతులు అన్నారు.ఈ కార్యక్రమంలో పాలమూరు సీడ్స్ డిస్ట్రిబ్యూటర్ మండల ఫర్టిలైజర్ పెస్టిసైడ్ సీడ్స్ అధ్యక్షులు ఎలవేన రాజేందర్,కంపెని సిబ్బంది సుమన్,యాకయ్య, మహేందర్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్లేట్లు,గ్లాసుల పంపిణీ



**మరిపెడ అక్టోబర్ 19 ( ప్రజా సాక్షి)** మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథ మిక పాఠశాల సీతారాంపురం నందు ఒకటి, రెండు, మూడవ తరగతి విద్యార్థులకు శనివారం సీతారాంపురం కాంగ్రెస్ నాయకుల సౌజన్యంతో ఉచితంగా ప్లేట్లు, గ్లాసులు అందజేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోత్ అర్జున్ నాయక్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి మనస్సుతో విద్యార్థులకు అందజేయడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో సీతారాంపురం వాస్తవ్యులు షేక్ అఫ్జల్,షేక్ తాజుద్దీన్, ముత్యం.రాకేష్,లింగయ్య, బల్లెం రవి, యాకూబ్ పాషా, సర్వర్, శ్రీను,మల్సూర్, వెంకటేష్ పాఠశాల ఉపాధ్యాయులు గుగులోతు మంగీలాల్, లింగాల మహేష్ గౌడ్, వెంకటేశ్వరరావు,సందీప్,కవిత, ఆదిలక్ష్మి,సారిక విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# అధిక సాంద్రత ప్రత్తి సాగు- క్షేత్ర దినోత్సవం




**జనగామ ప్రతినిధి, అక్టోబర్ 19(జనంసాక్షి ):** ప్రొఫెసర్ జయంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఏరువాక కేంద్రం యాదాద్రి భువనగిరి జిల్లా వారి ఆధ్వర్యంలో రఘునాథపల్లి గ్రామం, జాఫర్ ఘడ్ మండలంలో %ICAR-CICR COTTON PROJECT% లో భాగంగా అధిక సాంద్రత ప్రత్తి సాగు చేస్తున్న రైతుల పొలంలో క్షేత్ర దినోత్సవంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు డా.బీ.అనీల్ కుమార్ మాట్లాడుతూ... అధిక సాంద్రత ప్రత్తి సాగు విధానం మరియు ప్రాజక్టు వివరాలను రైతులకు అందించారు. కే.మమత, శాస్త్రవేత్త ( సేద్య విభాగం) అధిక సాంద్రత ప్రత్తి పంట కోత తరువాత ఆరుతడి పంటలను సాగు చేసుకోవాలని తద్వారా పంట మార్పిడి చేయడమే కాకుండా, అదనపు ఆదాయాన్ని పొందవచ్చునని వివరించారు. ఆ తరువాత వ్యవసాయ విస్తరణ అధికారి జీ.అపూర్వ గారు వ్యవసాయ శాఖ కు సంబంధించిన అంశాలను వివరించారు. ప్రైవేటు సంస్థల ప్రతినిధులు రైతులను ఉద్దేశించి మాట్లాడారు. తదుపరి అధిక సాంద్రత ప్రత్తిని సందర్శించి పంటను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రఘునాథ్ పల్లి, కన్నాయిపల్లి, కూనూరు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నిత్యావసర వస్తువులు బహుకరించిన పద్మావతి సుధాకర్ రావు

**పర్వతగిరి, అక్టోబర్ 19,(జనంసాక్షి)** కొంకపాక ప్రాథమిక పాఠశాల కు కొంకపాక వాస్త వ్యులు పేరాల పద్మావతి సుధాకర్ రావు పాఠశాల విద్యార్థులకు టై,బెల్ట్,బెడ్జి,వాటర్ బాటిల్స్, నోటు బుక్స్,చైర్స్ బహుకరణ చేయడం జరిగింది.ఈ సమావేశము నందు పర్వతగిరి ఎంఈఓ గాయప్ లింగారెడ్డి పాల్గొని గ్రామంలోని తల్లిదండ్రులందరూ కూడా పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.ఈ సమావేశము నందు కొంకపాక కాంప్లెక్స్ హెడ్మాస్టర్ పాల్గొని విద్యార్థులను ఫోన్నుండి దూరంగా ఉంచాల్సిందిగా కోరారు. అదేవిధంగా గ్రామ మాజీ ఎంపీటీసీ మోహన్ రావు, పాఠశాల హెడ్ మాస్టర్ కె వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయ బృందం పి మల్లి కార్జున్,కే రాజ్ కుమార్,జి అనిత పాల్గొన్నారు.

# జాటోత్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో సభ్యత నమోదు కార్యక్రమం



**పర్వతగిరి,అక్టోబర్19, (జనంసాక్షి)**శనివారం రోజు భారతీయ జనతా పార్టీ సభ్యత నమోదు కార్యక్రమంలో భాగంగా పర్వతగిరి మండల్ ఏనుగల్లు గ్రామంలో మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో సభ్యత కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ వన్నాల వెంకటరమణ,జిల్లా ఉపాధ్యక్షులు పట్టాపురం ఏకాంతం గౌడ్ బాబు రావు రాష్ట్ర గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు వినోద్, కుమార్, రామన్న,తొర్రి లక్ష్మణ్, జాటోత్ రవి,వెంకటేష్, గుగులోతు రవి తదితరులు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదులో బిజెపి ముందుండాలి



**బచ్చన్నపేట ( జనం సాక్షి** )భారతదేశంలో బిజెపి పార్టీ సభ్యత్వ నమోదులో ముందుండాలని జనగామ జిల్లా అసెంబ్లీ సభ్యత్వ కన్వీనర్ ధరావత్ రాజు నాయక్ అన్నారు. శనివారం బచ్చలపేట మండల కేంద్రంలో మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డితో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూభారతీయ జనతా పార్టీ నాయకులు మరియు అభిమానులు బిజెపి సభ్యత్వ నమోదు ను 8800 00 2024 నంబర్ కు మిస్డ్ కాల్ ఇచ్చి సభ్యత్వం నమోదు చేసుకోగలరని కోరారు. బిజెపి అనుబంధ,సంఘాల తో కలుపుకొని సభ్యత్వం నమోదు లక్ష్యానికి మించి చేయాల్సిందిగా ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బిజెపిలోని ప్రతి కార్యకర్త సైనికుల పని చేసి ప్రతి బూత్ లో 200 సభ్యత్వం చేయించాలని అన్నారు. ప్రజాస్వామ్యంలో అతిపెద్ద అయినా భారతదేశాన్ని బిజెపి ప్రభుత్వం పాలించడం ఎంతో గొప్ప విషయమని తెలంగాణలో 50 లక్షల సభ్యత్వాలు చేసి రాబోయే కాలంలో తెలంగాణలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సభ్యత్వ మండల కన్వీనర్ బేజాడి సిద్ధులు ,యువమోర్చా మండల ఉపాధ్యక్షులు గణేష్, మరియు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రైతులకు ఎలాంటి ఇబ్బంది ఉండవద్దు

## జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



**బచ్చన్నపేట ( జనం సాక్షి)**వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బంది ఉండ కూడదని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కొడవటూర్ గ్రామంలో ఐకేపీ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వడ్ల కోనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.. ఈ సందర్భంగా కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని,కేంద్రం నిర్వహకులుకు,సంబంధిత అధికారులకు ఆయన సూచించారు. అనంతరం రైతులు దళారులను నమ్మి మోసపోవొద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి పోటీలకు జడ్పిహెచ్ఎస్ పర్వతగిరి విద్యార్థిని ఎంపిక



**పర్వతగిరి,అక్టోబర్ 19,(జనంసాక్షి)**శుక్రవారం జరిగిన బిర్లా ఓపెన్ మైండ్ స్కూల్ వరంగల్ లో జరిగిన జిల్లా స్థాయి కళా ఉత్సవ్-24 పోటీల్లో స్టోరీ టెల్లింగ్ విభాగంలో జడ్పిహెచ్ఎస్ విద్యార్థిని భూక్య హారిక జిల్లాస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎన్నికయిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని భూక్య హారికను,గైడ్ టీచర్లు డాక్టర్ మడత భాస్కర్,రాధాకృష్ణకుమారిలను అభినందించారు.

## ఉపాధ్యాయులకు ప్రమోషన్లు, బదిలీలు ఇప్పించిన సంఘం పి ఆర్ టి యు



**నల్లబెల్లి అక్టోబర్ 19 (జనంసాక్షి):** ఉపాధ్యాయులకు ప్రమోషన్లు, బదిలీలు ఇప్పిచ్చిన సంఘం పిఆర్టియు అని పి ఆర్ టి యు మండల ప్రధాన కార్యదర్శి ఉడుత రాజేందర్ పేర్కొన్నారు. ఇటీవల డీఎస్సీ ద్వారా నల్లబెల్లి మండలంలోని కొండాపూర్, రుద్రగూడెం ఉన్నత పాఠశాలలో నూతన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులుగా నియమితులైన వారికి పి ఆర్ టి యు సభ్యత్వాన్ని రాజేందర్ శనివారం అందజేశాడు. కొండాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస రాజ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో అతను మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పిఆర్టియు ఎల్లవేళల కృషి చేస్తుందన్నారు. అందుకు ఉపాధ్యాయులు పి ఆర్ టి యు సంఘంలో చేరి టిఆర్టియు బలోపేతానికి కృషి చేయాలని కోరారు. మహిళ ఉపాధ్యాయినీలకు ఐదు రోజుల ప్రత్యేక సెలవులు, ఉపాధ్యాయుల ప్రమోషన్లను ఇప్పించిన సంఘం పిఆర్టియు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు జిల్లా సహాధ్యక్షులు అన్న మహేందర్, రాష్ట్ర సహాధ్యక్షులు జి చంద్రశేఖర్, సిహెచ్ తిరుపతిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట్రాం నర్సయ్య, ఈశ్వర్, రామస్వామి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అమరవీరుల ఉద్యమ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి

## ఎంసీపీయూ జిల్లాకార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్



**బెల్లంపల్లి, అక్టోబర్ 19, (జనంసాక్షి )**అమర వీరుల ఉద్యమ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని ఎంసిపిఐయూ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం బెల్లంపల్లి కొత్త బస్టాండ్ చౌరస్తాలో ఏపూరి ఎర్ర సూర్యుడు మాజీ ఎమ్మెల్యే ఎంసీపీఐయూ అగ్ర నాయకుడు కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ 16వ వర్ధంతిని ఎంసిపిఐ(యు)పార్టీ జిల్లాకార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయకార్యదర్శి పసులేటి వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ సూర్యాపేట జిల్లా ఆత్మకూర్ ఎస్ మండలం ఏపూరి గ్రామంలో పుట్టి చిన్నతనంలోనే కమ్యూనిస్టు భావాలను కలిగి కామ్రేడ్ సుందరయ్య బాటను ఎంచుకొన్నాడని అన్నారు. పార్టీ ఆదేశానుసారం నర్సంపేట వెళ్లి ఆదివాసి గిరిజనుల హక్కులకై నిరంతరం పోరాడుతున్న సమయంలో అక్కడ ఉన్నటువంటి బూర్జువ భూస్వామ్య గుండాలచే అనేకసార్లు హత్యా ప్రయత్నాల నుండి బయటపడి అక్కడున్న ఉద్యమాన్ని నిలబెట్టుటలో అక్కడ కామ్రేడ్స్ కు అండదండలు ఇచ్చాడని అన్నారు. భూస్వాములు అనేక మందిని హత్యలు చేసి ఉద్యమాన్ని దెబ్బతీయాలని ఎన్ని ప్రయత్నాలు చేసినా కామ్రేడ్ ఓంకార్ వారికి అండగా ఉంటూ పార్టీని, ప్రజలను కాపాడుతూ నర్సంపేట నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా ఐదుసార్లు ఏకతాటిగా గెలిచి ప్రజల గుండెలో చిరస్థాయిగా నిలిచిన అమరజీవి అన్నారు. అయన ఆశయ సాధన కోసం రాష్ట్రంలోని నలుమూలల ప్రతి గ్రామంలో అయన వర్ధంతిని ఈనెల 17 నుండి 31 వరకు జరపాలని, అందులో భాగంగానే బెల్లంపల్లి పట్టణంలో మంచిర్యాల జిల్లాకమిటి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించామన్నారు. కామ్రేడ్ ఓంకార్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకపోవటమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఆరెపల్లి రమేష్, సతీష్, తొగరి రాహుల్, అరుణ్, రాజు, శ్రీను, మంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ భరోసా బాట కరపత్రాల విడుదల



**బెల్లంపల్లి, అక్టోబర్ 19, (జనంసాక్షి )**బెల్లంపల్లి పట్టణంలో శనివారం తెలంగాణ దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పట్టణ భరోసా కరపత్రాలను విడుదల చేశారు. దళిత గిరిజన అభివృద్ధికై మాజీ కేంద్ర మంత్రి స్వర్గీయ గడ్డం వెంకట స్వామి స్ఫూర్తితో ఈనెల 23 నుంచి నవంబర్ 8 వరకు బెల్లంపల్లి పట్టణ భరోసా బాట చేపట్టానున్నామని అన్నారు. బెల్లంపల్లి పట్టణ బస్తి వాడల్లో దళిత, గిరిజనులు నివసిస్తున్న ప్రాంతంలో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించుట, నిరుద్యోగ యువతి యువకులకు సంక్షేమ పథకాలతోపాటు ఉపాధి అవకాశాలు కల్పించుటకై, ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను, పరిష్కారానికై వార్డుల్లో ఉన్న సమస్యలను గుర్తించి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కు, ప్రభుత్వ అధికారులకు సర్వే చేసి నివేదికను అందించి, సమస్యలను పరిష్కారం చేసే విధంగా నిర్వహిస్తున్న బెల్లంపల్లి పట్టణ బస్తీ భరోసా బాట కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అందరూ భాగస్వాములు కావాలని దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు కోరారు. ఈకార్యక్రమంలో దళిత సంఘాల ఐక్యవేదిక ముఖ్య సలహాదారుడు మల్లారపు చినరాజం, పట్టణ అధ్యక్షుడు కుంభాల రాజేష్, ప్రధాన కార్యదర్శి రత్నం ఐలయ్య, ముఖ్య సలహాదారుడు శ్రీధర్, పట్టణ ఉపాధ్యక్షులు మద్దెల గోపి, కాంపెల్లి శంకర్ బాబు, పట్టణ కార్యదర్శులు పైడిమల్ల చంద్ర శేఖర్, గోగర్ల శేఖర్, కార్యవర్గ సభ్యులు ఎల్తురి శంకర్, గజ్జల రాంనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకు మరమ్మత్తులు చేయించాలని వినతి




**బెల్లంపల్లి, అక్టోబర్ 19, (జనంసాక్షి )**బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలం గొల్లపల్లి గ్రామంలోని రోడ్లకు మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ శనివారం గ్రామస్తులు ఎంపీడీఓ దేవేందర్ రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. గొల్లపల్లి గ్రామానికి వచ్చే రోడ్డుతో పాటు గ్రామంలోని అంతర్గత రోడ్లు చెడిపోయి వాహనాలు నడిచే పరిస్థితులు లేవని వెంటనే స్పందించి రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఈకార్యక్రమంలో సింగల్ విండో మాజీ చైర్మన్ ఇందూరి రమేష్, మాజీ సర్పంచ్ గడ్డం తిరుపతి గౌడ్, మాజీ ఉప సర్పంచ్ జాడి నారాయణ, గ్రామస్తులు ముదాం రమేష్, వేల్పుల మొగిలి, ఇందూరి సురేష్, జాడి శ్రీనివాస్, రాజేష్, ధర్మరాజుల రాజం, మెండే కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బ్యాంకు వారి కళాజాత పోగ్రామ్



**మల్హర్, అక్టోబర్ 19(జనంసాక్షి** )తెలంగాణ గ్రామీణ బ్యాంక్ తాడిచెర్ల బ్రాంచ్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ హై స్కూల్ పెద్దతూండ్ల నందు ఎంవి రూరల్ ఫోక్ ఆర్ట్ ఆర్గనైజేషన్ కళాజాత వారు బ్యాంకు పథకాలపై బ్యాంక్ స్కీమ్స్ పై మ్యాజిక్ షో ద్వారా తెలియజే శారు. ముఖ్యంగా సురక్ష బీమా యోజన, జీవనజ్యోతి భీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, ఎన్ పి ఎస్ వాత్సల్య,చిన్నపిల్లల కొరకు కొత్త స్కీమ్ 8నుంచి1 8 సంవత్సరాల లోపు వారు కూడా రిటైర్మెంట్ స్కీమ్ గురించి స్కూల్ విద్యార్థులకు తెలియజేశారు. స్కూల్ హెడ్మా స్టర్ బ్యాంకు మేనేజర్ సాయిసార్, అమీర్ కళాజాత బృందం సభ్యు లు విజయ్, విజేషన్ ,రియాజ్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖబ్రస్థాన్ వద్ద చెత్త శుభ్రం చేయించండి



**బెల్లంపల్లి, అక్టోబర్ 19, (జనంసాక్షి )**బెల్లంపల్లి పట్టణం బాబు క్యాంపు బస్తీ 32వ వార్డులో ఉన్న ఖబ్రస్థాన్ వద్ద ఉన్న చెత్తను శుభ్రం చేయించాలని బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షుడు మహ్మద్ గౌస్ డిమాండ్ చేశారు. ఖబ్రస్థాన్ ముందు బస్తీ ప్రజలు చెత్తచెదారం, తాగి పారేసిన బీరు బాటిల్లు, ఆకులు, ఇతర చెత్తతో అపరిశుభ్రంగా ఉందన్నారు. ముస్లిం సామాజిక వర్గం వారు ఎవరైనా చనిపోతే ఖననం చేయడానికి వెళ్తే ముక్కు మూసుకొని వెళ్లాల్సి వస్తుందన్నారు. ప్రార్థనలకు వెళ్లాలన్నా, ఇతర సందర్భాలలో ఖబ్రస్థాన్ వెళ్లలేక పోతున్నామని మున్సిపల్ కమిషనర్ స్పందించి ఖబ్రస్థాన్ ముందు ఉన్న చెత్తను శుభ్రం చేయించాలన్నారు.

## గిరిజన దండోరా దర్బార్ పోస్టర్ల విడుదల

**బెల్లంపల్లి, అక్టోబర్ 19, (జనంసాక్షి )**గిరిజన దండోరా దర్బార్ పోస్టర్లను శనివారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ విడుదల చేశారు. శనివారం ఆదివాసీ గిరిజన నాయకులు ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ ను కలిసి గిరిజన దండోరా దర్బార్ కు ఆహ్వానించి పోస్టర్లను విడుదల చేయించారు. ఈనెల 27న దండారి కార్యక్రమం అనంతరం దర్బార్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాసిపేట మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు రత్నం ప్రదీప్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు



## ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి : ఎస్.వి.పి సూర్య చంద్రకళ



**మంగపేట అక్టోబర్19(జనంసాక్షి)**మండలకేంద్రంలోని జెడ్పి పాఠశాలలో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించగా ముఖ్యఅతిథిగా ములుగు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, చైర్ పర్సన్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఎస్.వి.పి సూర్య చంద్రకళ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ,రాష్ట్ర సూచనల మేరకు న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.ప్రతి ఒక్కరూ చట్టాల గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని వారన్నారు.నేటి బాలలే రేపటి పౌరులని ప్రతి విద్యార్థి ఏదో ఒక లక్ష్యం పెట్టుకొని చదవాలని వారు తెలియజేశారు.ప్రతి ఒక్కరు చట్టం ముందు అందరూ సామానులే అని బాల్య వివాహాలు చేయడం నేరమని వారు అన్నారు.దేశ భవిష్యత్తు అనేది పాఠశాల నుండే ప్రారంభమవుతుందని ప్రతి ఒక్కరూ చదువుని కష్టంగా కాకుండా ఇష్టంగా చదవాలని తెలిపారు. అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులకు మోటార్ వెహికల్ యాక్ట్ ఉచిత న్యాయ చట్టం ఆక్ట్ వంటి చట్టాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి,జిల్లా న్యాయమూర్తి సేవాధికార సంస్థ ములుగు కార్యదర్శి టీ.కన్నయ్య, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి డి. రామ్మోహన్ రెడ్డి, జిల్లా అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జె. సౌఖ్య, ఏటూరునాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ అనుముల శ్రీనివాస్,స్థానిక ఎస్సై టీవిఆర్ సూరి, జెడ్పి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఇంచార్జ్ మండల విద్యాశాఖ అధికారి పోదెం మేనక, జడ్పీ పాఠశాల ఉపాధ్యాయుల బృందం,పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## చివరి ధాన్యం గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

### నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యం
### స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి





**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 19, ( జనం సాక్షి ) :**రైతులుపండించిన చివరి ధాన్యంగింజ వరకు ప్రభుత్వ మే కొనుగోలు చేస్తుందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి అన్నారు.నియోజకవర్గంలోని స్టేషన్ ఘనపూర్ మండ లం నమిలిగొండ గ్రామంలో, చిల్పూరు మండల కేంద్రా ల్లో ధాన్యం కొనుగోలు, పత్తి కొనుగోలు కేంద్రాలను శని వారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లో నే ధాన్యం విక్ర యించుకోవాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని గ్రేడ్ వన్ వడ్ల కు 2320,సాధారణ వడ్లకు 2300,సన్న వడ్లకు 500 బోన స్ గా చెల్లించనున్నట్లు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 23 లక్షల మంది రైతులకు 18 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసిందని స్పష్టం చేశారు. రెండు లక్షల రూపాయల పైన పంట రుణాలు తీసుకున్న రైతులకు రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, అందుకు సంబంధించి త్వరలోనే మార్గదర్శకాలు విడు దల కానున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ అప్పులు తీసుకొచ్చి రైతుల ఖాతాల్లో నిధులు వేస్తూ వారికి అండగా ఉంటుందనిఅన్నారు.డిసెంబర్ 9వ తేదిలోపు మొత్తం 42లక్షల మంది రైతులకు 31 వేల కోట్ల రూపా యల పంట రుణాలు మాఫీ చేసే బాధ్యత రాష్ట్ర ప్రభు త్వందని ఈ సందర్భంగా తెలిపారు. పసలేని, పనిచే యని కొన్ని రాజకీయ పార్టీలు కావాలని పని కట్టుకొని ప్రభుత్వం పైన దుష్ప్రచారం చేస్తున్నారని అలాంటి మాటలు నమ్మొద్దని ప్రజలకు తెలియజేశారు. రాజకీయాలకు,గ్రూపులకు అతీతంగా నియోజకవర్గ అభివృ ద్ధి లక్ష్యంగా పని చేద్దామని ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపునిచ్చారు. శ్రీనిధి రుణాలు ఇప్పించే విషయాల్లో అవకతవకలు జరుగుతున్నట్లు తనదృష్టికి వచ్చిందని పనితీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరిం చారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఐకెపి అధికారు లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, పిఏసిఎస్ చైర్మన్ దూదిపాల నరేందర్ రెడ్డి, డిఆర్డిఓ పి డి వసంత, ఆర్డిఓ డీఎస్ వెంకన్న,తాహసిల్దార్ వెంకటేశ్వర్లు,ఎంపీడీవో విజయ శ్రీ, ఆర్ ఐ రవీందర్, ఏవో చంద్రన్ కుమార్, ఏపిఎం కుమారస్వామి,మార్కెట్ కార్యదర్శి జన్ను భాస్కర్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెలిదే వెంకన్న, చిల్పూర్ దేవస్థానం మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు,కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షులు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, గడ్డమీది సురేష్, నాయకులు బూర్ల శంకర్,పురమాని రజాక్ యాదవ్, ఐలోని, బాల రాజు,శ్యాంకుమార్ రెడ్డి,అశోక్ రెడ్డి,ప్రభాకర్, ఉప్పుస్వా మి, రామచంద్రం, గుర్రం పాతి కుమార్, యాకయ్య, వ్యవసాయ అధికారులు,స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లి పట్టణాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తా : జి ఎస్ ఆర్



**భూపాలపల్లి, అక్టోబర్ 19 (జనం సాక్షి).** శనివారం భూపాలపల్లి మున్సిపాలిటీ పాలిటీ పరిధిలో 9, 10 వార్డులల్లో టి యు ఎఫ్ ఐ డి సి నిధులతో ఫేజ్ – 5 కింద సుమారు రూ.260 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు జెడ్పి సీఈఓ, జిల్లా ఇంచార్జీ అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) విజయలక్ష్మి తో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శంకుస్థాపనలు చేశారు. ముందుగా మహబూబ్ పల్లిలో రూ.80 లక్షలతో సీసీ రోడ్డు మరియు బీటీ రోడ్డు వైడనింగ్ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం గండ్రపల్లిలో రూ.40 లక్షలతో సైడ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా, పుల్లూరురామయ్యపల్లిలో రూ.35 లక్షలతో ఇంటర్నల్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. రూ.80 లక్షలతో బీటీ రోడ్డు నుండి తుమ్మలకుంట చెరువు కట్ట వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. చివరగా, రూ.25 లక్షలతో లారీ అసోసియేషన్ రోడ్డు కు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. శంకుస్థాపనల అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ... భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధి కొరకు అనునిత్యం శక్తివంచన లేకుండా పనిచేస్తున్నట్లు తెలిపారు. భూపాలపల్లి మున్సిపాలిటీ తో పాటు, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు. సదరు గుత్తేదారు పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ శంకుస్థాపన కార్యక్రమాలలో ఎమ్మెల్యే వెంట పలువురు అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

## ఎరువుల దుకాణాలు తనిఖీ

### స్టాక్ రిజిస్టర్ తప్పనిసరి:విజయనిర్మల జిల్లా వ్యవసాయ అధికారి



**కొత్తగూడ అక్టోబర్ 19 జనంసాక్షి :** మహబూబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని ఎరువుల దుకాణాలు ఓడిసిఎంఎస్, వెంకటేశ్వర,మల్లికార్జున పోగుళ్లపల్లి లోని పిఎసిఎస్ కేంద్రం ను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల అనంతరం భౌతిక నిల్వ ఈ పి ఓ సి ఎస్ మిషన్ స్టాక్ నిల్వ రిజిస్టర్ తనిఖీ చేశారు.ఓటాయి గ్రామంలోని వరి పంట సాగును పరిశీలించడం జరిగింది.వరి కోత సమయంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై రైతులకు వివరించారు.ఈ తనిఖీ లో మండల వ్యవసాయ అధికారి జక్కుల ఉదయ్,ఏఈ ఓ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియ ను అధికారులు వేగవంతం చేయాలి

### అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ( జనం సాక్షి)**భూ క్రమబద్ధీకరణ పథకం ( ఎల్ ఆర్ ఎస్) ప్రక్రియను అధికారులు వేగవంతం చేయాలని అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. శనివారం కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండ లంలో ఎల్ఆర్ఎస్ ప్రక్రియపై అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మండలంలోని బోరిగం, ఎన్జీవోస్ కాలనీ గ్రామపంచాయతీల పరిధిలో 2020 లో ఎల్ఆర్ఎస్ పథకం కింద దరఖాస్తు చేసుకున్న ప్లాట్ల యజమానుల యొక్క ప్లాట్లను అధికారులతో కలిసి సమీక్షించారు. ప్లాట్లకు సంబంధించిన సర్వే నంబర్లు, ప్లాట్ నంబర్లు, భౌగోళిక స్థితి గతులు, యాజమాన్య హక్కులు గురించి అధికారులతో మాట్లాడి సర్వేలు చేశారు. అంతకుముందు బోరిగాం శివారులో ప్రభుత్వం నిర్మించిన 480 డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల, తాహ సిల్దార్ కిరణ్ కుమార్, ఎంపీడీవో రమేష్, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ టెక్నికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సైన్సు డ్రామా పోటీలలో బహుమతి పొందిన బైంసా వికాస్ హైస్కూల్





**భైంసా అక్టోబర్ 19 జనం సాక్షి** నిర్మల్ జిల్లా. భైంసా పట్టణంలోని రాష్ట్రస్థాయీ ఎస్సిఈఆర్టి ఆధ్వర్యంలో హైదరాబాద్ లో నిర్వహించిన సైన్స్ డ్రామా పోటీలలో అన్ని జిల్లాలతో పోటీపడి వికాస్ హైస్కూల్ బైంసా వారు కన్సోలేషన్ బహుమతిని పొందడం జరిగింది. జిల్లాలోని బైంసా పట్టణంలో గల వికాస్ హై స్కూల్ విద్యార్థులు డ్రామా పోటీలలో విద్యార్థిని విద్యార్థులు విద్య, మనస్విని, చందు, కిషోర్, కమలేష్, సూర్య ప్రకాష్, కమలేష్, గంగ ప్రసాద్, లు పాల్గొని ప్రతిబి కనబరిచారు. వీరి ప్రతిభను గుర్తించి వీరికి ప్రోత్సాహక బహుమతి లభించిందని ప్రిన్సిపల్ గాంధారి రాజన్న, తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ తోపాటు ఉపాధ్యాయురాలు రత్న, సైన్సు ఉపాధ్యాయుడు మధుకర్ పాల్గొన్నారు. సైన్స్ డ్రామా పోటీలలో నిర్మల్ జిల్లా ప్రోత్సాహక బహుమతి పొందినందుకు గాను జిల్లా విద్యాధికారి రవీందర్ రెడ్డి వారికి అభినందనలు తెలియజేశారు.

## ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



చిట్యాల అక్టోబర్ 19 (జనంసాక్షి) ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం మండలంలోని నైన్ పాక గ్రామంలోని నాపాక ఏకశిలా శ్రీ సర్వతోభద్ర దేవాలయం ప్రాంతాలను టూరిజం హబుగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర టూరిజం సి ఈ వెంకటరమణ, జిఎం ప్రాజెక్ట్స్ ఉపేందర్ రెడ్డి, డి ఈ ధనరాజ్, కన్సల్టెంట్ కిషోర్, ఎండోమెంట్ ఇతర శాఖల అధికారులతో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పర్యటించారు. ముందుగా ఆలయ అర్చకులు పూర్ణకుంభమేళ తాళాలతో వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర బాబు సత్యనారాయణ రావు మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గ ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం రూపాయలు 12. 15 కోట్ల రూపాయలను మంజూరు చేశారు. నియోజకవర్గాన్ని టూరిజం హబ్ గా అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి ,టూరిజం మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రత్యేక దృష్టి పెట్టినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముకిరాల మధు వంశీకృష్ణ, గూట్ల తిరుపతి తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఐదో రోజు కొనసాగిన వరల్డ్ హెరిటేజ్ కాంపెయిన్



**ములుగు ప్రతినిధి,అక్టోబర్ 19(జనంసాక్షి).** వెంకటాపూర్ మండ లం లోని పాలంపేట గ్రామంలో నిర్వహి స్తున్న వరల్డ్ హెరిటేజ్ కాంపెయిన్ మూడవ రోజు కొనసాగింది. ఉదయం యోగా గురువు రాంబాబు అధ్యయ ంలో రామప్ప దేవాలయంలో గంటపా టు యోగాసనాలు వాలంటీర్స్ కి నేర్పించారు పాలంపేట రైతు వేదికలో జివిస్వి సూర్య నారాయణ మూర్తి ఐకోమస్ ఇండియా ప్రోపెసర్కాకతీయ కల్చరల్ ల్యాండ్ స్కాట్స్ అండ్ ఆర్కిటెక్చర్ ఆఫ్ కాకతీయ మాన్యుమెంట్స్ పై వివరించారు.డి సత్య నారాయణ చరిత్ర కారుడు, హిస్టరీ అండ్ కల్చరల్ అంత్రోపాలజీ ఆప్ రామప్ప టెంపుల్ పై వివరించారు. అమెరికన్ సైంటిస్ట్ అంద్రీ వాలెంటెన్స్ శిక్షణ సందర్శించి గత ఐదు రోజుల నుంచి వాలెంటెన్స్ నేర్చుకున్న అంశాలపై తెలుసుకొని మాట్లాడుతూ, ఈ వాలంటరీ శిక్షణ భవిష్యత్తులో ఏ రంగంలో ఉన్న ఇక్కడ ఎక్స్పర్ట్స్ నుంచి నేర్చుకున్న విషయాలు ఉపయోగపడతాయని అన్నారు. వాలెంటెర్స్ ముఖ్య భూమిక పోషించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రొఫె సర్ పాండురంగారావు, అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ సూర్య రణ్, కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ సభ్యులు టూరిజం గైడ్స్, టూరిజం,పురావస్తుశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏజెన్సీ అక్రమ బహుళ అంతస్తులపై చర్యలు తీసుకోవాలి

### ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు ఉయిక శంకర్



**నూగూర్ వెంకటాపురం అక్టోబర్ 19(జనం సాక్షి ):-**ఏజెన్సీ చట్టాలు పటిష్టంగా అమలు చేయాలనీ ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు ఉయిక శంకర్ పత్రిక ప్రకటనలో జిల్లా అధికారులను కోరారు.ఈ సందర్భాగా అయన మాట్లాడుతూ...ఏటూర్ నాగారం ఐటిడిఏలో ఏజెన్సీ ఎస్ డి సి నిర్వహించక పోవడంతో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అయ్యాయని ఆవేదన చెందారు.ఎస్ డి సి నిర్వహించి ప్రభుత్వ భూములను కాపాడాలని జిల్లా కలెక్టర్,ఐ టి డి ఏ ప్రాజెక్టు అధికారిని ప్రకటనలో కోరారు.ఏజెన్సీ మండలాల్లో తహసీల్దార్ లకు 1/70 చట్టం ,పెసా చట్టం పై అవగాహన లేకపోవడంతో చట్టాల విరుద్ధంగా గిరిజనేతరులకు ప్రభుత్వ భూములను పట్టాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు.వెంకటాపురం మండలకేంద్రంలో గ్రామ కంఠాల భూములు నేటికి 1/70 చట్టం విరుద్ధంగా క్రయ విక్రయాలు జరుగుతున్నాయన్నారు.ప్రభుత్వ భూముల ఆక్రమణ దారుల పై ఎల్ టి అర్ కేసులు నమోదు చేయాలనీ డిమాండ్ చేసారు.అక్రమ బహుళ అంతస్తుల పై చర్యలు తీసుకోవాలని పంచాయితీ,రెవిన్యూ అధికారులను ప్రకటనలో కోరారు.ఏజెన్సీ ఇసుక పాలసీ విధానానికి విరుద్ధంగా రేజింగ్ కాంట్రాక్టర్ లు ఏజెన్సీ సంపదను దోచుకుంటున్నారని ,జిల్లా అధికారులు చర్యలు తీసుకోక పోవడంలో ఆంతర్యం ఏమిటని ఆగ్రహించారు.రేజింగ్ కాంట్రాక్టర్ విధానాన్ని రద్దు చేయాలనీ డిమాండ్ చేసారు.ఇసుక రిచ్ లు ఐ టి డి ఏ ద్వారానే నిర్వహించేలా అధికారులు ఇసుక పాలసీ రూపొందించాలని కోరారు.ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఇసుక పాలసీ విధానం,భూమాత పై నివేదిక రూపొందించి ప్రభుత్వానికి అందచేయనున్నట్లు తెలిపారు.గ్రామా కంఠాలు ఆక్రమన జరుగుతున్నాయని ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు.ఆదివాసీ ఉద్యమాల ద్వారానే హక్కులు చట్టాలు అమలుకు నోచుకుంటాయని ,ఉద్యమాల్లో భాగస్వామ్యం కావాలని పిలు పు నిచ్చారు.

## ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతాం

### ఎమ్మెల్యే రేవూరి



**పరకాల రూరల్ అక్టోబర్ 19 (జనం సాక్షి):-**కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను అమలు చేసి తీరుతామని ,అర్హులైన ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి తెలిపారు. శనివారం రోజున పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆత్మకూరు, దామెర, నడికూడ ,పరకాల మండలాలకు చెందిన 19 మంది లబ్ధిదారులకు 19 లక్షల 2204 వేల రూపాయల విలువ గల కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కులను మరియు 116 మంది లబ్ధిదారులకు 34 లక్షల 15,500 రూపాయల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ప్రతి పేదవాడిని ఆదుకోవాలనే సంకల్పంతో గత ప్రభుత్వంలో పెండింగ్ లో ఉన్న కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కులు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కూడా మంజూరు చేయించి అందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లబ్ధిదారుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. గత పది సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో తెలంగాణ ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చి రాష్ట్రాన్ని దివాలా తీయడమే కాకుండా నిరుపేదలకు అందాల్సిన కళ్యాణ లక్ష్మి సిఎంఆర్ఎఫ్ చెక్కులలో కూడా అవినీతికి పాల్పడిందని అన్నారు. నిరుపేదలకు ప్రజా ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని తెలిపారు. పేదరికంతో బాధపడుతూ అనారోగ్యం బారిన పడుతున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించడం ద్వారా ప్రభుత్వం భరోసా కల్పిస్తుంది అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం బరువు బలహీన వర్గాల సంక్షేమం ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ,కార్యదర్శులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం అధ్యక్షునిగా టివి రాజు గౌడ్



**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 19 , ( జనం సాక్షి ) :** చిల్పూర్ మండలంలోని వెంకటాద్రిపేట గ్రామ గౌడ సంఘం అధ్యక్షునిగా టివి రాజు గౌడ్ ను ఎన్నుకున్నా రు.శనివారం వెంకటాద్రి పేటలో జరిగిన గౌడ సంఘం సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్ను కోవడం జరిగింది.అధ్యక్షుడిగా టివి రాజు గౌడ్, ఉపా ధ్యక్షుడిగా తాడగోని ఉదయ్ కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి గా తాడగోని రవీందర్ గౌడ్, కార్యదర్శి గా తాడగోని రాజు గౌడ్, కోశాధికారి గా తాడగోని సురేష్ గౌడ్, కార్యవర్గ సభ్యులుగా సట్ల సంపత్ గౌడ్,చింత సమ్మయ్య గౌడ్,బొల్లెపల్లి సందీప్ గౌడ్,తాడగోని ఉపేం దర్ గౌడ్,ఈ సందర్భంగా అధ్యక్షుడుగా ఎన్నికైన టీవీ రాజుగౌడ్ మాట్లాడుతూ వెంకటాద్రిపేట గౌడసంఘాన్ని బలోపేతం చేయుటకు కృషి చేస్తానని తనపై నమ్మకం తో ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎంపిక చేసిన గౌడ సంఘ నాయకులకు గ్రామ గౌడ సోదరులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తనకు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ పాల్గొన్న

### ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్



**భైంసా అక్టోబర్ 19 జనం సాక్షినిర్మల్ జిల్లా,**శనివారం భైంసా పట్టణంలోని లక్ష్మీ నరసింహ కళ్యాణ మండపంలో పట్టణ, మండలనికి చెందిన 297 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే రామారావు పటేల్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం లబ్ధిదారులకు పథకాలు అందించడంలో తీవ్ర జాప్యం చేసిందని, తాను ఎన్నికయ్యాక పది నెలల కాలంలో 2500 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందించడం జరిగిందన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే తన ధ్యేయమని పేద ప్రజానీకానికి అన్నవేళల అండగా ఉంటాన న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం లక్ష రూపాయల తో పాటు తులం బంగారం కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకాలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో ఎంఐఎం పార్టీ సైతం పోరాడాలని సూచించారు. పట్టణంలో పలు సమస్యలు ఉన్నాయని మున్సిపల్ కౌన్సిలర్ లు తెలియజేయడంతో త్వరలోనే అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తానన్నారు. . కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బి. గంగాధర్,మున్సిపల్ కౌన్సిలర్లు,ఎం. ఐ. ఎం నాయకులు పైజుల్లా ఖాన్, అమీర్ హైమద్, బిజెపి పట్టణ అధ్యక్షులు మల్లేష్, జిల్లా ఉపాధ్యక్షులు తాలోడ్ శ్రీనివాస్, మాజీ ఎం. పి పి. అబ్దుల్ రజాక్, సీనియర్ నాయకులు సొలంకి భీమ్ రావ్, రమేష్, నాయకులు రావుల పోశెట్టి,గౌతం పింగ్లే,పండిత్ రావ్, బిజెపి మండల అధ్యక్షులు భూమేష్, మహిళ నాయకురాలు సిరం సుష్మ రెడ్డి, కోర్వ శ్రీకాంత్ మాజీ సర్పంచ్ లు ఎంపిటిసి లు తదితరులు ఉన్నారు..

## రక్తదాన శిబిరాలు నిర్వహించండి



**బెల్లంపల్లి, అక్టోబర్ 19, (జనంసాక్షి )**పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరాలు నిర్వహించాలని తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాసర్ల రంజిత్ శనివారం బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ కు వినతిత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కాసర్ల రంజిత్ కుమార్ మాట్లాడుతూ ఈ నెల అక్టోబర్ 21 పోలీసు అమరుల ప్రాణాల త్యాగాల సంస్కరణలో భాగంగా ఫ్లాగ్ డే సందర్భంగా 10 రోజుల వారోత్సవాల సందర్భంలో బెల్లంపల్లి సబ్ డివిజన్ పరిధిలో మెగా రక్తదాన శిబిరాలు నిర్వహించాలని బెల్లంపల్లి ఏసిపిని కోరినట్లు వివరించారు. తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులకు, మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు ప్రసూతి స్త్రీలకు, కిడ్నీ డయాలసిస్ బాధితులకు, రోడ్డు ప్రమాద బాధితులకు రక్తం కొరత తీవ్రంగా ఉన్నదని, వీరందరికీ ప్రతినెల 1000 ప్యాకెట్ల రక్తం అవసరము ఉన్నదని అన్నారు. వీరందరి ప్రాణాలు కాపాడడానికి బెల్లంపల్లి సబ్ డివిజన్ పరిధిలో తాండూర్, బెల్లంపల్లి, మందమర్రి పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా స్వచ్ఛంద రక్తదాన శిబిరాలు నిర్వహించాలని అన్నారు. మంచిర్యాల రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంకులో తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులు సుమారు 1000 మంది ఉన్నారని, వీరంతా ఉమ్మడి ఆదిలాబాద్, ఉమ్మడి కరీంనగర్, ఉమ్మడి వరంగల్ జిల్లాల నుండి వచ్చి రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంకులో రక్తం ఎక్కించుకుంటూ ఉచిత వైద్యము పొందుతున్నారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలోని పేషంట్లకు ఉచితంగా రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంకు రక్తాన్ని ఎలాంటి రుసుము లేకుండా ఉచితంగా అందజేస్తున్నదని అన్నారు. మంచిర్యాల జిల్లాలో ఉచితంగా రక్తము అందించే ఏకైక బ్లడ్ బ్యాంకు రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంకు మాత్రమే పోలీస్ శాఖ అధికారులు రక్తదాన శిబిరాలు నిర్వహించి మంచిర్యాలలోని రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంకుకు అందించాలన్నారు.